క్లుప్తంగా

ఓటు హక్కు కలిగి ఉండాలి

భువనగిరి: ప్రతిఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని, పోలింగ్ రోజున తప్పనిసరిగా ఓటు వేయాలని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి కోరారు. ఎన్నికల స్వీప్ ప్రచార యాక్టివిటీలో భాగంగా మంగళవారం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఓటరు నమోదు, ఓటు ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో డీఐఈఓ రమణి, ప్రిన్సిపాల్ పాపిరెడ్డి, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ రుక్ముద్దీన్ పాల్గొన్నారు.

కంప్యూటర్ బహూకరణ



కంప్యూటర్ అందజేస్తున్న సంస్థ సభ్యులు

రాజాపేట : పీపుల్స్ ఫర్ ఇండియా (పీఎఫ్ఐ) స్వచ్ఛంద సంస్థ వైస్ చైర్మన్ దేవిశెట్టి రవి సహకారంతో మండలంలోని పారుపల్లి ఉన్నత పాఠశాలకు సంస్థ తెలంగాణ ఇన్‌చార్జ్ వైస్ చైర్మన్ గర్రెపల్లి అరవింద్ మంగళవారం కంప్యూటర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్, సర్పంచ్ ఎడ్ల స్వరూప రామచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు బుస్స రమేష్, రవళి, ఆర్ శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహా సభలను జయప్రదం చేయాలి

మోత్కూరు : తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ద్వితీయ మహా సభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కూరపాటి రాములు కోరారు. సెప్టెంబర్ 4, 5 తేదీల్లో నల్లగొండ బొట్టుగూడ పద్మశాలీ భవన్‌లో నిర్వహించనున్న రాష్ట్ర చేనేత కార్మిక సంఘం ద్వితీయ మహా సభల కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్ఫూర్తి క్లస్టర్ చైర్మన్ మంచె గోవర్ధన్, చేనేత సంఘం మండల అధ్యక్షులు వంగరి రాములు, నాయకులు పసునూరి యాదయ్య, రమేష్, రచ్చ శ్రీను, బిరుదు శ్రీను, లక్ష్మి పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

చౌటుప్పల్ : వచ్చే నెల 3న నిర్వహించనున్న పద్మశాలీ శంఖారావం సభను జయప్రదం చేయాలని అఖిల భారత పద్మశాలీ సంఘం రాజకీయ విభాగం అధ్యక్షుడు బొల్ల శివశంకర్, యువజన విభాగం జాతీయ ఇన్‌చార్జ్ అవ్వారి భాస్కర్‌లు తెలిపారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. శంఖారావం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో చిక్క నర్సింహ, కై రంకొండ అమర్‌నాథ్, గుర్రం పాండురంగం, రాములు, దోర్నాల గజేందర్, కొండల్, కృష్ణ, సురేష్, అంజయ్య, సత్తిబాబు, గోపాల్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతాం

మోత్కూరు : జర్నలిస్టుల హక్కులు, సమస్యల సాధన కోసం పోరాడుతామని టీయూడబ్ల్యూజేహెచ్ 143 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు జూకంటి అనిల్, ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణ అన్నారు. మంగళవారం 143 టీయూడబ్ల్యూజేహెచ్ మోత్కూరు యూనియన్ ప్రాంతీయ సమావేశాన్ని నిర్వహించారు. పంగ నర్సింగరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు కందుల శ్రీనివాసరావు, ఎస్.కె.ఇర్ఫాన్, ఈదునూరి కృష్ణ, ఆవుల సురేందర్, నగేష్, పాండు, పెండెం సత్యపాల్, నరేష్, దశరథ, వెంకన్న, రాకేష్, యాదగిరి, విష్ణు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఆత్మకూరు(ఎం): టీయూడబ్ల్యూజే–హెచ్–143 మండల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. టీయూడబ్ల్యూజే–హెచ్–143 జిల్లా అధ్యక్షుడు జూకంటి అనిల్, ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణ, జాతీయ కమిటీ సభ్యులు కందుల శ్రీనువాస్ ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ సభ్యులుగా రేగోటి పాండురంగం, మండల అధ్యక్షుడిగా ఎలిమినేటి నగేష్, ప్రధాన కార్యదర్శిగా పెండెం సత్యపాల్, కోశాధికారిగా గాడిపెల్లి ఉదయ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా చెరుకు మల్లేశం, లోడి భాస్కర్, నాగరాజు, ప్రవీన్, మల్లేష్, సహాయ కార్యదర్శులుగా రమేష్, శ్రీను, ప్రసన్న ఎన్నికయ్యారు.

ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి

భువనగిరిటౌన్ : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 22వేల ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుగ్గ నవీన్, గడ్డం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు దయ్యాల మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక అదనపు కలెక్టర్ భాస్కర్ రావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేయాలి

మోత్కూరు : ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. వచ్చే నెల 5న నిర్వహించనున్న రక్తదానం శిబిరానికి సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్, పీఆర్‌టీయూ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎ.సత్తయ్య, గాదె వెంకటేశ్వర్లు, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఓ.సత్యనాథ్, కార్యదర్శి మెట్టు మంగేష్, ఉపాధ్యాయులు ఉప్పలయ్య, శ్రీనివాస్, నర్సయ్య, చేపూరి అనిల్, ప్రసాద్, బుగ్గయ్య, సుబ్రహ్మణ్యం శర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

- ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఏర్పాటు చేయని రక్షణ వలయాలు
- భయాందోళన చెందుతున్న ప్రజలు
- మృత్యువాత పడుతున్న మూగజీవాలు



మల్లాపురం గ్రామానికి వెళ్లే దారిలో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్



జూనియర్ కళాశాల సమీపంలో..

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. గృహాలకు అతి సమీపంలో, రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోనని జనం బెంబేలెత్తుతున్నారు. చిన్న చిన్న సమస్యలు ఏర్పడినప్పుడు వాటి నుంచి వచ్చే మిరుగులతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. చేతికందే ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. వినియోగదారుల వద్ద బిల్లులు తీసుకోవడానికి క్రమం తప్పకుండా వస్తారే తప్పా, భద్రత దృష్ట్యా చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.

చేతికందే ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్లు..

రోడ్డు పక్కనే చేతికందే ఎత్తులో కంచె లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టు చెత్తా చెదారం నిండిపోవడం, రక్షణ వలయం లేక పోవడంతో మేతకు వెళ్తున్న పాడి ఆవులు, గేదెలు ట్రాన్స్‌ఫార్మర్లకు తగిలి మృతి చెందుతున్నాయి. ఇటీవల మండలంలోని మల్లాపురం గ్రామంలో కొమరాజు శివరాజు రైతు తన వ్యవసాయ బావి వద్ద పశువులను మేపుతుండగా పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో పాడి ఆవు విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. మల్లాపురం వెళ్లే రహదారిలో యాదగిరిగుట్ట ప్రాంతానికి చెందిన శ్రీశైలం తన గేదెలను మేపుతుండగా రోడ్డు వెంట ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌కు తగలడంతో గేదె అక్కడిక్కడే మృతి చెందింది. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఇప్పటికైనా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వాహణ కోసం నిధులు మంజూరు అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.

కంచెలు ఏర్పాటు చేయాలి

గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్లు తక్కువ ఎత్తులో ఉన్నాయి. వాటి చుట్టూ ఎలాంటి కంచె ఏర్పాటు చేయకపోవ డంతో మేతకు వెళ్తున్న మూగజీవాలు మృతి చెందుతున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్‌ల చుట్టూ రక్షణ వలయాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.



– కొమరాజు శివరాజు, రైతు, మల్లాపురం

అధికారులు స్పందించాలి

ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద విద్యు త్ అధికారులు కనీసం కంచెలు కూడా ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో వల్ల మూగజీవాలు ప్రమాదాలకు గురై మృతి చెందుతున్నాయి. విద్యుత్ పోల్‌ల మధ్య లూజ్ లైన్‌లు ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నాం. అధికారులు స్పందించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద కంచెలు ఏర్పాటు చేయాలి.



– పంజాల అనిల్ కుమార్, బాహుపేట

కులవృత్తులకు రాష్ట్ర సర్కార్ చేయూత



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి

ఆలేరురూరల్: కులవృత్తులకు రాష్ట్ర సర్కార్ చేయూతనందిస్తుందని ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 8 మండలాలకు చెందిన 300 మంది లబ్ధిదారులకు కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డితో కలిసి లక్ష ఆర్థికసాయం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కుల వృత్తులను పట్టించుకోలేదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుల వృత్తులపై ఆధారపడిన వారిని ఆదుకోవాలనే ఆలోచనతో కేసీఆర్ లక్ష ఆర్థిక సాయం పథకాన్ని అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతిప్రవీన్, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం, జడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మల్లేషం, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే బంగారు భవిష్యత్



విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు

భువనగిరి : చదువుతోనే బంగారు భవిష్యత్ ఉంటుందని మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు అన్నారు. మంగళవారం స్థానిక ఎంఎస్ఆర్ గార్డెన్‌లో మైనార్టీ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ లు, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, మైనార్టీ డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ హఫీజ్ వాసీం మాట్లాడుతూ విద్యార్థుల్లో విద్యను అభ్యసించాలనే ధోరణి పెరగలన్నారు. అనంతరం విద్యార్థులకు బ్యాగులను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కిష్టయ్య, జలీల్ పుర మసీద్ కమిటీ అధ్యక్షుడు షేక్‌మీరాన్ చౌదరి, వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు అతహార్, సయ్యద్ ఇఫ్తాకర్ షాహీం, సయ్యద్ జావేద్ ఖాద్రీ, రఫీయుద్దీన్, డాక్టర్ అబ్దుల్ ఘనీ, డాక్టర్ అలీ, జంషేద్, కౌన్సిలర్ ఆజీముద్దీన్, లయిఖ్ అహ్మద్, ముజఫర్, నరేందర్, దామోదర్ రెడ్డి, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

ఆలేరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి



అండెం సంజీవరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

గుండాల: ఆలేరు గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీర్ల అయిలయ్య అన్నారు. అండెం సంజీవ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిషలు కృషి చేసిన వ్యక్తి అండెం సంజీవరెడ్డికి జిల్లా అధ్యక్ష పదవి రావడం సంతోషకరమన్నారు. తొమ్మిదేళ్లలో ఉద్యమకారులను, రైతులను, బడుగు, బలహీన వర్గాలకు చేసిందేమి లేదన్నారు. అనంతరం అండెం సంజీవరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారేనని త్వరలోనే వారందరూ కాంగ్రెస్ పార్టీలో చేరుతారన్నారు. అనంతరం గుండాల సర్పంచ్ చిందం వరలక్ష్మిప్రకాష్‌తో పాటు నూనెగూడెం, గుండాల గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు సుమారుగా 200 మంది కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, సర్పంచ్ తుమ్మ డెన్నిస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, విశాలక్ష్మి, వెంకటేశ్వర్లు, యాదగిరి, రామచంద్రయ్య, వి.సోమనర్సింహ రెడ్డి, యాదగిరి, ప్రకాష్, షర్ఫోద్దిన్, సిరాజోద్దిన్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేవైఎం నాయకులు

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లిలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం బీజేవైఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం తహసీల్దార్ వీరాభాయికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షుడు సీత శివ మాట్లాడుతూ పర్యాటక కేంద్రమైన పోచంపల్లిలో డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉన్నత చదువుల కోసం హైదరాబాద్‌కు వెళ్లలేక చదువును మధ్యలో మానేస్తున్నారన్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకుని డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. లేనిపక్షంలో విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఉప్పునూతుల జగదీశ్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు వంగూరి సిద్ధు, ఐతరాజు మణికంఠ, ప్రసాదం రాజు, సురేశ్, చందు, శ్రీకాంత్, సుధాకర్‌యాదవ్, మహేందర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

భువనగిరి : గ్యాస్ ధరలు తగ్గించనున్నట్లు ప్రకటించడం పట్ల మంగళవారం రాత్రి బీజేపీ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రిన్స్‌చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, చందా మహేందర్ గుప్తా, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మాయ దశరథ, బలరాం, జనగాం కవితా నర్సింహ్మాచారి, నల్లమాసు సుమ వెంకటేశ్వర్లు, పుల్వ శివశంకర్, రత్నపురం శ్రీశైలం, నాయకులు ఎంగిలి లక్ష్మణ్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : వంట గ్యాస్ సిలిండర్ ధర తగ్గించనున్నట్లు ప్రకటించడం హర్షనీయమని బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి చీర గణేష్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నరేష్, గణేష్, మధు, భూపాల్, సాయి, బాలకృష్ణ పాల్గొన్నారు.

కేసీఆర్ నిర్ణయంతో ప్రతిపక్షాల్లో వణుకు

యాదగిరిగుట్ట: ఒకేసారి 115 మంది బీఆర్ఎస్ అభ్యర్థులను సీఎం కేసీఆర్ ప్రకటించడంతో ప్రతిపక్షాల వెన్నులో వణుకు మొదలైందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం ఆలేరు మండలం గొలనుకొండకు చెందిన మాజీ వార్డు సభ్యుడు జిల్లాపల్లి స్వామి, యూత్ కాంగ్రెస్ నాయకుడు మాటూరి మణికంఠ, వడ్డెపల్లి రాజులతో పాటు సుమారు 200 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ బైరపాక లక్ష్మీరాంచందర్, మాజీ ఎంపీటీసీ ఆనంద్‌కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు బాకీ శ్రీనివాస్, సీనియర్ నాయకులు మాటూరి రవిగౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ భిక్షపతి, యూత్ అధ్యక్షులు సుప్రజిత్, కొమ్మరాజుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

భువనగిరి : భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి బీఆర్ఎస్ టికెట్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వలిగొండ మండల కేంద్రానికి చెందిన గౌడ సంఘం నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా పుష్పాగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో ఎంపీటీసీ పల్సం రమేష్, గౌడ సంఘం అధ్యక్షుడు అంజయ్య, దేవేందర్‌గౌడ్, స్వామి, ధనుంజయ్య పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాన్ని నిలిపి వేయాలని ఫిర్యాదు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని పాత బస్టాండ్ గాంధీ విగ్రహం వద్ద ఎల్లంల వీరస్వామి అక్రమ నిర్మాణం చేపడుతున్నాడని గంధం శ్రీనివాసరావు, గంధం శ్రీధర్‌లు మంగళవారం మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడానికి వచ్చిన తనపై ఇంటి యజమాని వాగ్వాదానికి దిగి దూషించాడని సిబ్బంది బయ్యని మోహన్ తెలిపారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

మోత్కూరు : పట్టణంలోని పాఠశాల, కళాశాలల చదువుల కోసం వచ్చే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు పల్లపు లేవి డిమాండ్ చేశారు. మంగళవారం విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రామ్‌చరణ్, కిరణ్ పాల్గొన్నారు.

రజకబంధు ప్రకటించాలి

బొమ్మలరామారం : ప్రభుత్వం రజకబంధు ప్రకటించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన రజక వృత్తిదారుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భరత్ కుమార్‌లు, జెల్లా మల్లేష్, భూపాల్, జూపల్లి లింగం, జూపల్లి జంగయ్య,జూపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని 7వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరు తూ పలువురు కాలనీవాసులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి, జంగారెడ్డి, శ్రీనివాస్, బాల్‌రెడ్డి, వెంకటేష్, రావు, రామారావు, శ్రీనివాస్ రావు, శివారెడ్డి పాల్గొన్నారు.

బోరు మోటారు ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని పుట్టపాక గ్రామంలో ఎల్ఐసీ చౌటుప్పల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మోటారును మంగళవారం బ్రాంచ్ మేనేజర్ వెంకన్న ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ సామల భాస్కర్, ఎల్ఐసీ అధికారులు రవికుమార్, , చక్రవర్తి, నెల్లికంటి రాములు, రాజు, బండమీది శ్రీను పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని 12వ వార్డుకు చెందిన హంసమ్మ, రుద్ర లావణ్యకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులతో పాటు పైళ్ల ఫౌండేషన్ సహకారంతో వధువరులకు నూతన పట్టు వస్త్రాలను మంగళవారం తహసీల్దార్ వీరాభాయి అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దేవరాయ కుమార్, మల్లారెడ్డి ఆర్ఐ వెంకట్‌రెడి ఉన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని పెద్దకందుకూరు గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను మంగళవారం సర్పంచ్ బీమగాని రాములు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



యాదగిరిగుట్ట : 'అఆ' ఆకారంలో కూర్చున్న శ్రీగౌతమి పాఠశాల విద్యార్థులు



మోత్కూరు : గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరి : పట్టణంలోని శ్రీ గాయత్రి బాలికల జూనియర్ కళాశాలలో గిడుగు వెంకటరాంమూర్తి జయంతిని పురస్కరించుకుని మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఎస్‌బీ మల్లేశం మాట్లాడుతూ.. తెలుగు భాషను పరిరక్షిస్తూ భవిష్యత్ తరరాలకు తెలుగు భాష గొప్పతనాన్ని అందించాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు. అనంతరం కళాశాల తెలుగు అధ్యాపకులు మచ్చ నవీన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీకాంత్, ప్రసన్న, మౌనిక, వేణురెడ్డి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని మల్లిఖార్జున హైస్కూల్‌లో మంగళవారం తెలుగుభాష దినోత్సవం, ఓనం వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు తెలుగు సాంప్రదాయ దుస్తులతో అలరించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ మారేపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలుగు గొప్పదనం విశ్వవ్యాప్తమైందన్నారు. విద్యార్థులు మాతృ భాష గొప్పదనం తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు భాషను రక్షించుకోవాలి

యాదగిరిగుట్ట: తెలుగు భాషను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని శ్రీగౌతమి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మిర్యాల దుర్గాప్రసాద్ అన్నారు. మంగళవారం తెలుగు భాష దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, తెలుగు శ్లోకాలు చదివించడం, వాటి భావాలను వివరించే పోటీలను నిర్వహించారు. అనంతరం తెలుగులో మొదటి రెండు అక్షరాలైన 'అఆ' అక్షరాల మాదిరిగా విద్యార్థులను కూర్చోబెట్టి, వాటి విలువను వివరించారు.

గిడుగు రాంమూర్తి సేవలు చిరస్మరణీయం

మోత్కూరు : తెలుగు భాషా ఔన్నత్యానికి గిడుగు వెంకటరామమూర్తి చేసిన సేవలు చిరస్మరణీయమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం మోత్కూరు హైస్కూల్ చౌరస్తాలో గిడుగు రాంమూర్తి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోయిన తాను నమ్మిన సిద్ధాంతానికి ప్రజల్లో చైతన్యం తెచ్చిన గొప్ప వ్యక్తి రాంమూర్తి చేసిన సేవలు అనంతమైనవన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు నిలిగొండ మత్స్యగిరి, బొడ్డుపల్లి సతీష్, సజ్జనపు రవి, తీగల నర్సింహ్మా, అల్లె యాదయ్య, పోతరాజు మల్లయ్య, బి.నరేష్, భాస్కర్, శ్రీను, నర్సింహ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మొరిపిరాలలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో విద్యార్థులు వన్ కే రన్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గిడుగు వెంకట రాంమూర్తి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపాల్‌రెడ్డి, యాస పద్మారెడ్డి పాల్గొన్నారు.

క్రీడాకారులు దేశానికి మంచిపేరు తీసుకురావాలి



చౌటుప్పల్ : ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

చౌటుప్పల్ : క్రీడాకారులు క్రీడల్లో రాణించి దేశానికి మంచిపేరు తీసుకురావాలని ఉమ్మడి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు యానాల ప్రభాకర్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని ట్రినిటీ స్కూల్‌లో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ క్రీడాకారుడు దివంగత ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కేవీబీకృష్ణారావు, పీఈటీలు మహేష్, కిరణ్, అనూష, సుమతి, అరుణ, స్వరూప, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రీన్‌గ్రోవ్ స్కూల్‌లో...

స్థానిక గ్రీన్‌గ్రోవ్ స్కూల్‌లో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగుభాష దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్‌కుమార్ రెడ్డి, డైరెక్టర్ లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.


సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలును మంగళవారం ఘనంగా నిర్వహించారు. హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సిలివేరు సైదులు, మురళీ, శ్రీనివాస్, సచిన్, సింధు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ కోచ్‌గా యాదయ్య

మోత్కూరు: మోత్కూరుకు చెందిన యాదయ్య తో బాల్ ఉత్తమ కోచ్‌గా ఎంపిక అయ్యారు. హాకీ క్రీడాకారుడు ధ్యానచంద్ జయంతి సందర్భంగా భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కేఎల్ మైదాన్ కార్యక్రమంలో ఆయనకు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆఫీసర్ ధనుంజయ్య మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను స్థానికంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ధ్యాన్ చంద్ జయంతి దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం క్రీడా దినోత్సవం సందర్భంగా భువనగిరి కళాశాల మైదానంలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా క్రీడలను ప్రోత్సహిస్తున్న ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు ఆలేరు ప్రాంతానికి చెందిన పీఈటీ పూల నాగయ్యను మంగళవారం అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దనంజయ్, అంజయ్య, కిష్టయ్య, హాకీ కోచ్ మురళి, మల్లేషం పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ప్రజలే గుణపాఠం చెప్పాలి



చౌటుప్పల్ : వినతిపత్రం అందజేస్తున్న టీడీపీ నాయకులు

చౌటుప్పల్ : ప్రజా సమస్యలు పట్టించుకోని బీఆర్ఎస్‌కు ప్రజలే గుణపాఠం చెప్పాలని టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్ అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎండీ హన్నుభాయ్, మాజీ మార్కెట్ చైర్మన్ బడుగు లక్ష్మయ్య, నాయకులు సిలివేరు నర్సింహ, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, నల్ల పర్వతాలు, నెట్టు శ్రీకాంత్, గుమ్మడి అంజిరెడ్డి, వేణుగోపాల్, మారగోని అశోక్, ఎండి.వహీద్, వెంకటేష్, శ్రీనివాస్, నర్సింహ, భిక్షపతి, కృష్ణ, రాజు, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ టీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కృష్ణకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు ఏర్పుల సుదర్శన్, సుబ్బరావు, విజయ్‌కుమార్, జంగయ్య, సత్తయ్య, మాధవులు, భగవంతయ్య, భిక్షపతి, వెంకన్న పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

మోత్కూరు : ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం మోత్కూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆకారపు రమేష్, టీడీపీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సూదగాని పాండు, మండల శాఖ అధ్యక్షుడు దామరోజు సత్యనారాయణచారి, పట్టణ అధ్యక్షులు ఎండీ.గాలిబ్, మండల ప్రధాన కార్యదర్శి మహేశ్వరం వెంకటేశ్వర్లు, వర్రె లింగయ్య, గౌడిశాల శ్రీను, కుక్కల యాదయ్య, జనార్దన్, బీరు మల్లయ్య, భూపాల్, మల్లేషం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు ఇవ్వాలని ధర్నా

అడ్డగూడూరు : అర్హత కలిగిన ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు ఇవ్వాలని మండలంలోని చిన్నపడిశాల గ్రామంలో లోని దళిత కుటుంబాలకు చెందిన పలువురు మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూజారి భిక్షం, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు అల్లె కల్పన, ఉప సర్పంచ్ మాగి వసంత, వార్డు సభ్యుడు సూడిద సమ్మయ్య, చుక్క ఉప్పలయ్య, సోమన్న, యాహన్, వెంకటయ్య పాల్గొన్నారు.

మున్సిపల్ స్థలంపై కన్ను

ఆలేరురూరల్: మున్సిపాలిటీలోని ఖాళీ స్థలాలపై కొందరు రియల్టర్లు కన్నేశారు. ఫేక్ సర్టిఫికెట్లు సృష్టించి స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఆలేరు మున్సిపాలిటీ 3వ వార్డు బుడుగ జంగాల కాలనీలోని సర్వే నంబర్ 806లో వెయ్యి గజాల మున్సిపాలిటీ స్థలంలో 500 గజాల్లో పోచమ్మ ఆలయం నిర్మించారు. మిగతా 500 గజాల స్థలం ఖాళీగా ఉంది. ప్రస్తుతం ఈ కాలనీలో గజం రూ.10 వేలు పలుకుతుండడంతో ఆ స్థలం మాదే అంటూ కొందరు రియల్టర్లు ఫేక్ సర్టిఫికెట్లు సృష్టించి చుట్టూ కడీలు ఏర్పాటు చేశారు. ఈవిషయంపై మున్సిపల్ కమిషనర్‌ను వివరణ కోరగా విచారణ జరిపి అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అర్హులందరికీ 'గృహలక్ష్మి' వర్తింపజేయాలి



వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

రామన్నపేట : అర్హులైన నిరుపేదలందరికీ గృహలక్ష్మీ పథకం వర్తింపజేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, బాలగోని మల్లయ్య, ఊట్కూరి భగవంతం, రచ్చ యాదగిరి, కల్యాణ్‌రాం, చందర్, గంగాపురం వెంకటయ్య, ఏనూతుల రమేష్, క్లెం దశరథ, కాడయ్య, వీసం గాలయ్య, ఎస్ఎన్ చారి, కడమంచి జగన్నాథం, చల్ల యాదగిరి, మేడి మధు తదితరులు పాల్గొన్నారు.